

నూతన బస్ సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ఆర్‌టిసి డిపోలో నూతనంగా కందుకూరు నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం బస్ సర్వీస్‌ను సోమవారం సాయంత్రం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారం భించారు. తొలుత బస్ సర్వీస్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఇంటూరికి ఆర్టీసీ అధికారులు, తెలుగునాడు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానానికి నడుపుతున్న ఈ నూతన బస్ సర్వీసును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్‌టిసి అధికారులు, కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య తెలుగు నాడు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

రైతన్నకు సుఖీభవ..!

రైతన్న వ్యవసాయానికి పెట్టుబడి సాయం చేయడానికి ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడానికి ప్రభుత్వం సంసిద్ధం చేసింది. నేడు రైతుల నుంచి ఈ పథకానికి దరఖాస్తు చేసుకోడానికి చివరి రోజు. ఇప్పటి వరకు జిల్లా వ్యాపితంగా 3,92,986 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. ఇందులో గ్రామ స్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలించి సుమారు 10,365 దరఖాస్తులు తిరస్కించినట్లు సమాచారం. పిఎం కిసాన్ నుంచి రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు మొత్తం రూ.20 వేలు ఒక ఏడాదికి ప్రభుత్వం అందించనుంది. దీనిని మూడు ధపాలు రైతుల ఖాతాల్లో వేయనున్నారు. త్వరలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడానికి ప్రభుత్వం సన్నాహాలుచేస్తుంది.

- ◆నేడు చివరి రోజు
- ◆3.92 లక్షల ధరఖాస్తులు
- ◆10.365 తిరస్కృతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రైతులకు పెట్టుబడి సాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ రైతు భరోసా పేరుతో ప్రతేడాది రూ. 13,500 సాయం అందించారు. 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం అదిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విజయం సాధించినప్పటి నుంచి రైతులకు భరోసా ఇవ్వలేదని ప్రభుత్వం విధానాలను విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్నదాతకు సుఖీభవ పథకం అమలుచేయాడానికి ముందుకొచ్చింది. ఇప్పటికే పిఎం కిసాన్ కార్డు కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు సాయం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేల కలిపి మొత్తం రూ.20వేలు ఏడాది కాలంలో మూడు సార్లు ఇవ్వనున్నారు. ఇందుకోసం జిల్లా వ్యాపితంగా రైతు భరోసా కేంద్రాల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నేడు ధరఖాస్తులకు చివరి రోజు. ఈకెవైసి చేయించుకోవాల్సి ఉంటుంది. అన్నదాత సుఖీభవ 2025 సంబందించి రైతులు ఆయా కేంద్రాల్లో ఆధార్‌కార్డులు, బ్యాంక్ అకౌంట్, సెల్ నెంబర్, భూమి రికార్డులు, పట్టాలు, పాస్‌పుస్తకాలు, విద్యుత్ బిల్లులు సమర్పించాల్సి ఉంటుంది. జిల్లాలోని సన్న, చిన్న కారు రైతులు ఈ సాయం అందిస్తారు. రైతులతోపాటు, కౌలు రైతులకు ఆ పథకం వర్తిస్తోంది. ఇందుకు సంబందించి సిసిఆర్‌సి కార్డులను ఇవ్వాల్సి ఉంటుంది. ఐదు ఎకరాలు లోపు భూమి ఉండి, 18 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కమ్ టాక్స్ చెల్లించేవారు అనర్హులు. కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటే ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తోంది. కేవలం నగదు సాయం కాకుండా రైతులకు విత్తనాలు, ఎరువుల సబ్సిడీ కింద సరఫరా చేస్తారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీ ప్రకారం నగదు జమచేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే గ్రామ, మండల, జిల్లా స్థాయిలో తనఖీలు నిర్వహిస్తున్నారు.

10,365 దరఖాస్తులు తిరస్కరణ...!

రైతులకు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం అమలుకు వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటి వరకు రైతు కేంద్రాల్లో ఇందుకు సందించిన ప్రక్రియ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ అధికారులు రైతుల డేటాను సరిచేశారు. పిఎం కిసాన్‌కార్డుతోపాటు పాటు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది. జిల్లా వ్యాపితంగా నేటితో దరఖాస్తు గడువు ముగియనుంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం జిల్లా వ్యాపితంగా గ్రామ వ్యవసాయ అధికారుల వద్ద 3,92,986 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 1,78,803 సక్రమంగా ఉన్నాయి. ఇందులో 10,365 దరఖాస్తులను గ్రామ వ్యవసాయ అధికారులు తిరస్కరించారు. 1,87,509 దరఖాస్తులు పరిశీలిస్తున్నారు. మండల వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లిన 1,78,803 దరఖాస్తుల్లో ఐదు తిరస్కరించారు. 1,42,093 సక్రమంగా ఉన్నాయి. 36,705 అదికారులు పెండింగ్‌లో పెట్టారు. తహశీలార్లు వద్దకు 16,359 దరఖాస్తులు చేరాయి. ఇందులో 50 దరఖాస్తులను అనుమతించారు. మూడు తిరస్కరించారు. 16,306 పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం జిల్లా అదికారుల వద్దకు చేరాక. ఎంత మంది అన్నదాత సుఖీభవకు అర్హత సాధిస్తారో చూడాలి.

టిడిపికి బలం కార్యకర్తలే..!

మినీ మహానాడులో ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : దేశానికి అభివద్ధి అంటే ఏమిటో చూపించిన నేత ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అని .ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని పేర్కొన్నారు. .కందుకూరు పట్టణంలోని తిరుమల కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపిలో వివిధ కారణాలతో చనిపోయిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. పెహల్గాం ఉగ్రవాదులు దాడులలో చనిపోయిన వారికి, పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అమరవీరులైన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఎంఎల్‌ఎ ఇంటూరి మాట్లాడుతూ టిడిపి ఆవిర్భవించి 43 ఏళ్లు అయిందని, అందులో 23 ఏళ్లు అధికారం చేపట్టిందంటే దాని వెనుక కార్యకర్తల కషి మరువలేనిదన్నారు. కందుకూరు నియోజకవర్గ అభివద్ధికి కృషి చేయడంతోపాటు 2029 సంవత్సరం పార్టీ జెండా ఎగరవేయటమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తొలుత కందుకూరు నియోజకవర్గం లోని 7 ప్రధాన సమస్యలపై తీర్మానాలను ప్రతిపాదించి ఆమోదించారు. ఈనెల 27 ,28 ,29 తేదీల్లో కడపలో జరిగే టిడిపి మహానాడులో తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఎంఎల్‌ఎ తెలిపారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు ,మాదాల లక్ష్మీన రసింహం, రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిడి వెంకటేశ్వర్లు, నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు ,ఉన్నం వీరాస్వామి , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, గొట్టిపాటి హరికష్ణ, కూనం నరేంద్ర, వడ్డేళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

'శింగరకొండ'లో 'ఇంటూరి' పూజలు

ప్రజాశక్తి-కందుకూరు :బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతన ధ్వజస్తంభం, ఆలయ కలిశ పునఃప్రతిష్ట, మహా కుంభాభిషేకం కార్యక్రమాలలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ, ఆలయ వేద పండితులు ఇంటూరి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. .శింగరకొండ జరుగుతున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 20 నుంచి 25 తేదీలలో నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా ఉన్న కారణం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె అనూష తెలిపారు. దయచేసి ప్రజలు మీ యొక్క ఇళ్ల నుండి బయటకు వెళ్లవద్దని ఆమె కోరారు.. ఏదైనా తక్షణ సహాయం అవసరమైన యెడల, దయచేసి వెంటనే మున్సిపల్ ఆఫీసు కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నంబర్: 9177700267 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

సుస్మితకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన సుస్మిత అనే మహిళపై ఆమె భర్త, బావ ,అత్త కలిసి దాడి చేశారని, ఆమెకి న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మెండ శైలజ తెలిపారు. పట్టణంలోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుష్మతను సోమవారం ఎపి మహిళా సమాఖ్య నాయకులు పరామర్శించారు. సుస్మిత తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో పోలీసులన ఆశ్రయించగా వారికి న్యాయం జరగలేదన్నారు.దాడి చేసిన వ్యక్తిపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఏపీ మహిళా సమాఖ్య కార్యదర్శి ఒలేటి కల్పన,

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు భాద్యతతో కూడిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి కృష్ణమోహన్ అర్జీలు స్వీకరించారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ప్రజాసమస్యల పరిష్కారవేదిక (పిజిఆర్ఎస్) అర్జీల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తప్పనిసరిగా సేకరించాలని కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు, ఉపాధిహామీ, హౌసింగ్, పిఎం సూర్యఘర్ యోజన పథకం మొదల్కెన అంశాలపై సబ్ కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు

పూడిక తీత పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైవ్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కొన్ని భవనాలకు కొలతలు వేయించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. రీ సర్వే ద్వారా ఆస్థి పన్నుల సవరణలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, కొలతలకు, పన్ను డిమాండ్ కు మధ్య వ్యత్యాసం ఉండకూడదని సూచించారు

అకాల వర్షం.. మామిడికి ముప్పు..!

ప్రజాశక్తి-కందుకూరు

అకాల వర్షంతో మామిడి పంటకు ప్రమాదం పొంచి ఉంది. కందుకూరు నియోజకవర్గంలో సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షాలు కురుస్తున్నాయి. కందుకూరులో అత్యధికంగా 46.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 34.4 మిల్లీమీటర్ల వర్షపాతం ఉలవపాడు మండలంలో నమోదయింది. నియోజకవర్గంలోని గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లో కొద్దిపాటి జల్లులు మాత్రమే పడ్డాయి. మామిడి తోటలు విస్తారంగా ఉన్న కందుకూరు ,ఉలవపాడు మండలాల్లో ఈ వర్షం వల్ల మామిడికాయల కోతల నిలిచిపోయాయి. మరో వారం పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. ఇదే జరిగితే మరో పది రోజుల వరకు మామిడికాయల కోతలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మామిడికాయల కోతలు నిలిచిపోతే ఇప్పటికే కాయలు పక్వానికి వచ్చిన తోటల్లో చెట్ల మీదనే పండి కాయలు నేలరాలిపోతాయి. ఉలవపాడు మండలంలోని మన్నేటికోట, చాగల్లు, చాకిచెర్ల వంటి కొన్ని గ్రామాల్లో మామిడికాయలు పక్వదశకు చేరుకున్నాయి. మామిడికాయలు చెట్ల మీదనే పండి నేల రాలితే తోటల ఫలసాయం కౌలుకు తీసుకున్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే అవకాశముంది. . పండి నేలరాలిన కాయలకు మార్కెట్లో తక్కువ ధర మాత్రమే లభిస్తుంది. అంతేకాక చెట్ల మీదనే కాయలు పండి నెలరాలడం ప్రారంభం అయితే ఎగుమతి వ్యాపారులు మార్కెట్లో కొనుగోలు ధరలు తగ్గిస్తారు. ఇప్పటికే బంగినపల్లి కాయల ధర మార్కెట్లో 40 వేల నుంచి 50 వేల రూపాయల మధ్య తచ్చటలాడుతోంది. బెంగుళూరు మామిడి కాయల ధరలు టన్నుకు పదివేలకు మించి ధర పలకటం లేదు. అకాల వర్షాలు కొనసాగితే ఈ ధరలు మరింతగా పడిపోయే ప్రమాదం వుంది. అకాల వర్షాల వల్ల సపోటా తోటల్లోనూ కాయల కోతలు నిలిచిపోయాయి. వర్షాలు కొనసాగితే సపోటా కాయలు కూడా చెట్ల మీదనే పండి నేలరాలే అవకాశం ఉంది. ఇప్పుడు పూత దశలో ఉన్న పునాస మామిడి తోటలకు సహితం వర్షాల వల్ల నష్టం జరుగుతుంది. అకాల వర్షాల వల్ల పునాస మామిడి తోటలోని పూతలు పిందె పడకుండానే దెబ్బతింటాయి. ఈ అకాల వర్షాలవల్ల సరుగుడు,జామాయిల్ ,సుబాబుల తోటలకు మాత్రం ప్రయోజనం కలిగించాయి.

ప్రజల్లో సుందరయ్య అమరుడు

జిల్లా వ్యాపితంగా 40వ వర్ధంతి కార్యక్రమాలు -విస్తృతంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-నెల్లూరు : దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని కనకమహాల్ సెంటర్‌లోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని అలగానుపాడులో జన్మించిన సుందరయ్య అమీర్ హైదర్‌ఖాన్ ప్రోత్సాహంతో కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. జాతీ యోద్యమంలో పాల్గొనడమే కాకుండా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. సొంత గ్రామంలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా ఆ సంఘాన్ని నిర్మించడంలో కీలక భూమి పోషించారన్నారు. సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య స్వాతంత్ర సమరయోధులన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,తెలంగాణా పోరాట యోధడు అన్నారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం సెంటర్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రను సిపిఎం నగర సీనియర్ నాయకులు పి.చంద్రారెడ్డి ప్రారంభించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, మహిళా సంఘ నాయకులు షేక్ మస్తాన్‌బీ, టి.శివకుమారి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి నరసింహ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కాయంబు శ్రీనివాసులు, పి. సూర్యనారాయణ ,పెంచలయ్య ఉన్నారు.

ముత్తుకూరు రోడ్ సెంటర్‌లో .. 16వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ముత్తుకూరు రోడ్డు సెంటర్‌లో ఆ డివిజన్ శాఖ కార్యదర్శి కాయంబు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ చలివేంద్రను సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రారంభించారు. సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి నరసింహ, మహిళా సంఘం నాయకురాలు సంపూర్ణమ్మ ఉన్నారు.

బొల్లినేని సెంటర్‌లో : బొల్లినేని సెంటర్, టిటిడి పరిధిలో ట్రాలీ ఆటో యూనియన్ 36 డివిజన్ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుంద రయ్య వర్ధంతి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కే. పెంచల నరసయ్య, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు నందిపాటి మాల కొండయ్య, సిఐటియు నాయకులు ఎండి గయాస్ ఉన్నారు.

23,24 డివిజన్‌లో.. నగరంలోని 23 24 డివిజన్లో పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత 40వ వర్ధంతి పుచ్చలపల్లి సుందరయ్య నగర్ లో సిడి బ్లాక్ లో ఏబి బ్లాకు శిరోమణి నగర్ పడారుపల్లి ప్రాంతాలల్లో ఘనంగా నిర్వహించారు. రూరల్ కమిటీ సభ్యులు సిపిఎం ఒంగోలు సుధీర్ పడారుపల్లి శాఖ కార్యదర్శి సిపిఎం కాకు కామయ్య సిపిఎం పార్టీ మాజీ రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు 24 డివిజన్ సెక్రెటరీ సిపిఎం కె సురేష్ ఉన్నారు.

20,21 డివిజన్‌లో : 20 21 డివిజన్లో నూతనంగా నిర్మించబడిన సిపిఎం ఆఫీస్‌లో సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్. రఘు రామయ్య" సుందరయ్య చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. రూరల్ సిపిఎం కమిటీ సభ్యులు పి. శ్రీనివాసులు 20డివిజన్ శాఖ కార్యదర్శి ఎన్ .రమణయ్య 21వ డివిజన్ శాఖ కార్యదర్శులు సిహెచ్. రత్నం, శ్రీనివాసులు ఉన్నారు.

30వ డివిజన్‌లో : కొత్తూరు శాఖ (30వ డివిజన్) ఆధ్వర్యంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పేదల పెన్నిధి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో : పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా నగరంలోనీ కనక మహాల్ సెంటర్ నందు ఉన్న కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి విగ్రహానికి డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళు లర్పించారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బిపి నరసింహ మాట్లాడారు. డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు తిరుపతి జగదీష్ నగర నాయకులు గణేష్ సురేంద్ర అఖిల్ శ్రీనివాసులు మధు పాల్గొన్నారు

38వ డివిజన్‌లో : పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి 38వ డివిజన్ ప్రాంతంలో నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తొలుత సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ పూలమాలను వేసి జోహార్లు అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో పార్టీ కోసం ఆయన పాత్ర మరువలేనిదన్నారు.సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ , రూరల్ సి ఐ టి యు కార్యదర్శి కె. పెంచల ప్రసాద్ , 38వ డివిజన్ కార్యదర్శి వై. ఈశ్వరయ్య ఉన్నారు.

కనకమహల్ సెంటర్‌లోని సుందరయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లో : జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు, ఆధ్వర్యంలో వి ఆర్ సి ముత్తుకూరు బస్టాండ్ సెంటర్లో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిధులుగా సౌత్ ట్రాఫిక్ సిఐ వెంకట రెడ్డి ,సౌత్ ఎస్సై హేమంత్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదల వెంకటేశ్వర్లు రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు పెంచల నరసయ్య , కట్టా సతీష్, డివిజన్ కార్యదర్శి ఎస్‌కె. నజీర్ ,17 డివిజన్ మహిళ కార్యదర్శి మహాలక్ష్మి పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో రక్తదానం : పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా ఏసిఎస్ఆర్ ప్రభుత్వ వైద్య శాలలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమన్ని సూపరింటెండెంట్ డాక్టరు నరేంద్ర, ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మస్తాన్ బాషా ప్రారంభించారు గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ కుమార్ సుందరయ్య సేవలను కొనియాడారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ కళారాణి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టరు గంగాధర్, అధ్యక్ష, కార్యదర్శులు కమ్మటి శ్రీనివాసులు, షేక్. సంధాని బాషా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధూజ, మనోజకుమార్, మోహనరాజు, సామెల్, రామాంజులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కేసీ పెంచలనరసయ్య, నందిపాటి మాలకొండయ్య ఉన్నారు.

బుజబుజ నెల్లూరు సెంటర్‌లో : 25వ డివిజన్ శాఖ) ఆధ్వర్యంలో దక్షిణ భారత కమ్యూ నిస్టు ఉద్యమ నిర్మాత పేదల పెన్నిధి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ సుందరయ్యచిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు పెంచల నరసయ్య మాల కొండయ్య శాఖ కార్యదర్శి కష్ణమూర్తి ఎస్ వెంకయ్య టి శ్రీనివాసులు బి రవి మనోజ్ ఆటో కార్మికులు పుల్లయ్య రమేష్ పాల్గొన్నారు

ఆదర్శ నేత సుందరయ్య : సిఐటియు

తెలంగాణ రైతంగ సాయుధపోరాట యోధులు, స్వాతంత్ర పోరాట యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శమని సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా కనకమహాల్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిఐటియు ఆఫీస్ బేరర్స్ కే శ్రీనివాసులు, శ్రీనివాసులు, అశోక్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఇనమడుగు సెంటర్‌లో..

పీడిత ప్రజల ఆశాజ్యోతి సుందరయ్య

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగర పరిధిలో అనేక రకాల సేవా కార్యక్రమాలను,మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై చిన్న బజార్లో పండ్ల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని, ఇనమడుగు సెంటర్లో గోడౌన్ లోడింగ్ అండ్ అన్లోడింగ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిస్వార్ధ రాజకీయాలకు చిరునామాగా నిలిచారన్నారు. లారీ వర్కర్స్ సీనియర్ నగర కార్యదర్శి ఈ సిహెచ్ దామోదర్ రెడ్డి, పండ్ల మార్కెట్ హమాలీ శాఖ నాయకులు ఏ.బసవయ్య,జమ్ముల శ్రీనివాసులు, సుందరాజన్, పెనుమడుగు సెంటర్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు మధు, చింటూ పాల్గొన్నారు.

53వ డివిజన్‌లో...స్థానిక 53వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలో దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ చలివేంద్రను గడ్డం శ్రీనివాసులరెడ్డి ప్రాపరంభించారు. సుందరయ్య చిత్రపటానికి ఏటిఆర్ బాషా పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కె.పద్మా, కె.మహ్మద, లక్ష్మి,వెంకటేశ్వర్లు, రవి, రమణయ్య, మణిఉన్నారు.

16వ డివిజన్‌లో..

తోటపల్లి గూడూరులో..

23.24 డివిజన్లలో..

కోలాటం వేస్తున్న మహిళలు

సాంస్కృతిక వారోత్సవాలు

దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా 36, 37 డివిజన్స్ లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో సాంస్కృతిక వారోత్సవాలు నిర్వహించారు. మేడే వారోత్సవాలను పురస్కరించుకొని సాంస్కృతి ఉత్సవాలను సిఐటియు, సిపిఎం 36 37 డివిజన్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల ముగింపు సందర్భాన్ని పురస్కరించుకోని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా కోలాటం, మ్యూజికల్ చైర్, డాన్స్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిఐటియు రూరల్ కార్యదర్శి కెపించల నరసయ్య, వెంకట్రావు, ఎన్ మాలకొండయ్య, సుధాకర్, సురేష్, సుజాతమ్మ, ఈశ్వరయ్య, వజ్రమ్మ, భారతి, వెంకయ్య పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం, మల్లికార్జునపురం, పేడూరు, నరుకూరు, వెంకన్నపాలెం హరిజనవాడలలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇస్క పాలెం శాఖ కార్యదర్శి బండి శౌరి, సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఇస్క పాలెం, మల్లికార్జునపురం సిపిఎం శాఖల, సిపిఎం సానుభూతి పరులు వెంకన్నపాలెం హరిజనవాడ చింతా రామసుబ్బయ్య, ప్రసన్నల ఆధ్వర్యంలో మూడు చోట్ల మజ్జిగ చలివేంద్ర లు ఏర్పాటుచేశారు. సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడారు. టి పి గూడూరు సిపిఎం కమిటీ సభ్యులు పచ్చ మధు, మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, కాల్తి రెడ్డి రమణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురామయ్య, దయాకర్, కందిపాటి రమణమ్మ, శివయ్య, జనార్ధన, వీరయ్య, చింతా రామసుబ్బయ్య, ప్రసన్న ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుందరయ్య వర్ధంతి సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ సీనియర్ నాయకులు దాసరి రామ్మూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన ప్రజల సమస్యలు పరిష్కారం కావటం లేదని, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సోషలిస్టు వ్యవస్థ రావాలని తెలిపారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కె మున్వర్ సుల్తానా, ఎం పద్మ ,ఎస్ పవన్ కుమార్, డిఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో యువత నడవాలని సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు అన్నారు. గుడ్లూరు లోని నారాయణ ఫంక్షన్ హాల్ లో గుత్తి మల్లికార్జున అధ్యక్షతన సుందరయ్య 40 వర్ధంతి సభ సోమవారం జరిగింది. సిపిఎం సీనియర్ నాయకులు డ్రామా కష్ణయ్య వర్ధినేని సిద్దయ్య కొమరగిరి అంజయ్య నేలటూరి తిరుపాలు మహిళ సంఘం మండల అధ్యక్షురాలు సుంకర విజయలక్ష్మి పొట్లూరు అనూష ఎస్ కే ఖాదర్బాషా ఆనందరావు గిరిజన సంఘం మహిళలు పాల్గొన్నారు

బొల్లినేని సెంటర్‌లో..

గుడ్లూరులో..

కందుకూరులో..

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

అల్లూరు

నెల్లూరు రూరల్‌లో

అనంతసాగరంలో

ఎఎస్‌పేటలో

ఆత్మకూరులో


బిట్రగుంటలో

బుచ్చిరెడ్డిపాలెంలో

దగదర్తిలో

దుత్తలూరులో

ఇందుకూరుపేటలో

జలదంకిలో

కావలిలో

కొడవలూరులో

కోవూరులో

ముత్తుకూరులో


పడుదుపాడు రైల్వే గూడ్స్‌షెడ్‌లో

విడవలూరులో

ఉలవపాడులో

మర్రిపాడులో

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలో సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్ దగ్గరలో నిర్వహించడం జరిగింది. మొదటగా పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మీపతి మాట్లాడారు.కార్యక్రమంలో దిలియాజ్, అస్లాం, గయాజ్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు

దుత్తలూరు సిపిఎం కార్యాలయంలో సోమవారం పుచ్చల పల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం ఏరియా కార్యదర్శి గుజ్జులా మల్లిఖార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఓబుల్ రెడ్డి, విజయ్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని దామవరం పంచాయతీలోని ఎస్సీ కాలనీలో నారాయణపురం అనంతపురం పంచాయతీలోని అల్లూరు రోడ్డు ప్రాంతాల్లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోపసాని రమేషు మాట్లాడారు.కార్యక్రమంలో వంటేరు సుధాకర్, పెరికిల మాల్యాద్రి, గురజాల వెంకటేశ్వర్లు, మంద మహేష్, చల్లా మాలాద్రి, గొల్లపల్లి రామయ్య గొల్లపల్లి వెంకటరమణయ్య గోపుసాని మధు గోపుసాని రవి మురుకం సీనయ్య, గోపుసాని కృష్ణయ్య, బత్తుల హరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పడుగుపాడు రైల్వే లోడింగ్ అన్లోడింగ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి సిఐటియు అధ్యక్షుడు మూలం ప్రసాద్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. శాఖ కార్యదర్శి వేణు మజ్జిగ చలి వేంద్రం ప్రారంభించారు.కార్యక్రమంలో వెంకటరమణ,శ్రీనివాసులు, శంకరయ్య, గోపి, .కేశవులు, చంద్రయ్య, రమణయ్య, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని స్థానిక సీతా పోలయ్య భవనంలో సిపిఎం మండల కార్యదర్శి గండవరపు బుజ్జయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి జక్కా శేషమ్మ, మారుబోయిన సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు జక్కా శేషమ్మ మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య, ఫాతిమా, గౌసియా, పంతంగి శీనయ్య, రామిశెట్టి వెంకటేశ్వర్లు, పచ్చిపాల శ్రీనివాసుల రెడ్డి, ఎస్‌కె బాబు, వవ్వేటి మల్లికార్జున రెడ్డి, బట్ట పెద్దబ్బయ్య, గండవరపు విజయ్, ఎస్.కె కాలేషా, ఎస్‌కె చాన్‌బాషా, యు.వి.రమణయ్య, ఎస్.కె అప్రోజ్, కరకంబాకం గోవర్ధన్, ఎస్కే మా బాషా, విజయ్ భాస్కర్, బాబు, నూకలపాటి మోహన్ రావు, మణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

స్థానిక సిపిఎం కార్యాలయంలో సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యకాస.జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు షేక్ జానీ భాష పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వెంకమరాజు మాట్లాడారు.మండలంలోని పలు గ్రామాలలో మజ్జిగ చలివేంద్రాలు, అన్నదానాలు గ్రామ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున, పడవల సుబ్రహ్మణ్యం, సిపిఎం నాయకులు, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి

మండలంలో సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన జలదంకి సురేష్ చెంచు రెడ్డి భవనంలో సుందరయ్య వర్ధంతి జరిగింది.ఈ కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి బాబు అయ్యన్న పూలమాలవేసి నివాళులర్పించారు. అందరూ శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో బత్తల నరసింహ కే మాధవ గోస్ ప్రసాదు. తదితరులు పాల్గొన్నారు.

తరువాత బ్రాహ్మణ కాక గ్రామంలో గడ్డం మాల్యాద్రి ఇంటి వద్ద సుందరయ్య గారి 40 వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు టి మాల్యాద్రి జోహార్లు అర్పించి మాట్లాడారు. మజ్జిగ పంపిణీ చేశారు కార్యక్రమంలో గడ్డం విజయలక్ష్మి, దేవరకొండ బాలయ్య, చింతం వెంకటేశ్వర్ రెడ్డి, గోప్పాన్ రత్నమ్మ, మూగ అమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్

పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం నెల్లూరు రూరల్ మండలంలోని వెల్లంటి సౌత్ మో పూరు, ములుమూడి, పొట్టే పాలెం, మాదరాజ గూడూరు, మట్టెం పాడు, దొంతాలి గ్రామాలలో నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం సీనియర్ నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు రూరల్ మండల కార్యదర్శి పి. జనార్ధనలు మాట్లాడారు.కార్యక్రమంలో ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, వీ వెంకటరమణయ్య, పి.చెంచయ్య, పి.సుబ్రహ్మణ్యం, వన్నం రామచంద్రయ్య, బాలు ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, పేరత్తూరు నాగరాజు, ఏ అనిల్, అమీర్ బాషా, తుపాకుల వెంకటేశ్వర్లు, నాగరాజు, జి సుధీర్, ఎం పుల్లయ్య, శ్రీపతి దయాకర్, శ్రీపతి వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం సీనియర్ నాయకులు గోనె దయాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహ, దేవానందం, సురేష్, వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండల సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సి,ఐ,టి,యు కార్యదర్శి చల్లా నరహరి, పార్టీ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకయ్య, చల్ల నరహరిలు మాట్లాడారు.కార్యక్రమంలో ఎస్, కె, అన్వర్ బాషా బాదుల్లా, రామయ్య, పొట్లూరి వెంకటేశ్వర్లు, నూరుద్దీన్, వినయ్,అహ్మద్ బాషా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్లో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం మండల కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, వేము పెంచలయ్య పూల మాల వేశారు.పార్టీ మండల కమిటి సభ్యులు, పార్టీ శాఖ సభ్యులు మరియు ప్రజా సంఘాల బాధ్యులు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడారు.కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు జక్కరయ్య, సందాని, గౌస్ బాషా, గిరిజన శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్, మస్తాన్, వంశీ, నరసింహులు, మీరా మొహిద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి విడవలూరు

పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు సోమవారం విడవలూరు సిపిఎం కార్యాలయంలో తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో జరిగింది. పుచ్చల పల్లి సుందరయ్య చిత్రపటానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌కె రహంతుల్లా, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఇమామ్ ఖాసీం, అరికట్ల పుల్లయ్య నాయుడు, ఐద్వా మండల నాయకురాలు శ్యామలమ్మ, మూలి ప్రమీల, సీనియర్ నాయకులు సూర్యనారాయణ, సానుభూతిపరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

కావలి కసాయి వీధి శివరామ సుబ్బయ్య భవనం మీటింగ్ హాలులో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీనియర్ నాయకులుటి.సుబ్బ రామ శర్మ, ఆకుల రమణయ్యలు పూలమాలను వేసి ఘనంగా నివాళు లుఅర్పించారు.అనంతరం పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. వెంకయ్య, టి సుబ్బరామ శర్మ, పి. తిరుపాలు, జన విజ్ఞాన వేదిక నాయకులు హరి నారపరెడ్డి, యుటిఎఫ్ నాయకులు బి. శ్రీదేవి, రిటైర్డ్ ఎంఈఓ కల్లయ్య మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. కృష్ణయ్య, వై కృష్ణమోహన్‌తో పాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు

:ఉలవపాడు మండలం కరేడు రామకృష్ణాపురం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ సీనియర్ నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు అంతా పూలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సభలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సభలో సిపిఎం మండల నాయకులు గంజి శ్రీనివాసులు, కత్తి సుజాత, ఏలూరి. నాగార్జున, చేవూరి. లోకేష్, కత్తి అనిల్, ఎం అంకమ్మరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో బైపాస్ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల శాఖ నాయకులు ఆంధ్ర శ్రీనివాస రెడ్డి ముదిరెడ్డి తిరుపతిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రైతు సంఘ సభ్యులు చిన్న, మజ్జిగ రవీందర్ రెడ్డి మజ్జిగ బ్రహ్మ రెడ్డి, కరేటి విజయ కుమార్, షేక్ రజాక్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.పట్టణంలోని సిపిఎంకార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవి శివ ప్రసాద్, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, (ఎల్ ఆర్ పల్లి శాఖ కార్యదర్శి) మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్దాని , సిపిఎం నాయకులు వాగాల శ్రీహరి, ఆళ్ల హాజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రంలోని బసవ రెడ్డి శంకరయ్య స్మారక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ముందుగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడారు.కార్యక్రమంలో గోపసాని రమేష్, పాటి భాస్కర్, చింతల వెంకయ్య, నేతకాని రమణయ్య, పెద్దల చిన్నయ్య, తలారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

స్థానిక శ్రామిక భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, నాయకులు విజయ్ కుమార్, రామయ్య, సీనయ్య, బిల్లీ భాయ్,

ప్రజా సంక్షేమమే ధ్యేయం

కావలి మినీ మహానాడులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

వింజమూరు మినీ మహానాడులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ప్రజాశక్తి-కావలి

ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఒక అజెండాతో కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో "మినీ మహానాడు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నాయకులతో కలిసి మహానాడు లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు, నాయకులతో కలిసి పలు తీర్మానలకు ఆమోదం తెలిపారు. కావలి నియోజక వర్గంలో దామవరం విమానాశ్ర యం, రామాయపట్నం పార్టు, బీపీసీయల్ కంపెనీ ను నిర్మిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే బిట్రగుంటలో వందే భారత్ సర్వీస్ సెంటర్, మల్టి మోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కావాలని నాయకులు తీర్మానిం చారు. ఈ విషయం పై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తో చర్చించి త్వరలోనే అన్నీ వచ్చేలా ఏర్పాటు చేస్తానన్నారు. కావలి రూరల్ మండలానికి, అల్లూరుకు సంబందించి రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టు వరకు అల్లూరు బైపాస్ తో జువ్వలదిన్నె ఫిషింగా హార్బర్ మీదగా జాతీయ రహదారి 4 లైన్లతో నిర్మాణానికి తీర్మానం చేశారు. గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డు, చల్లంచర్ల రోడ్డు, దగదర్తి మండలంలో పలు రోడ్లు నిర్మించా రన్నారు.. కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశంపార్టీకుటుంబ సభ్యులు మొగిలి కల్లయ్య, గుత్తికొండ కిషోర్ బాబు, జి.రాజ్ కుమార్ చౌదరి, పోతు గంటి అలేఖ్య,మాలేపాటినాగేశ్వర రావు, బీదగిరిధర్ రావు, పొట్లూరు శ్రీనివాసులు,జ్యోతి బాబురావు, డా " ఎస్. ప్రభాకర నాయుడు, ఆవుల రామకష్ణ, పాలడుగు రంగారావు, నాయుడు రామ్ ప్రసాద్, బొట్లగుంటశ్రీహరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు

ఉదయగిరి నియోజకవర్గం మినీ మహానాడు అజెండా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ధ్యేయంగా తీర్మానాలను ఆమోదించారు. సోమవారం వింజమూరు మండల కేంద్రం లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న ఎస్వీఎస్ కళ్యాణ మండపం ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా వందనం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, వివిధ కారణాలతో, అసువులు బాసిన వారికి, మరియు పహాల్గంలో ఉగ్రవాదుల చేతుల్లో అమరులైన వారికి, పాకిస్తాన్ దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, అన్ని వర్గాలకు సమతుల్యంగా సంక్షేమ పథకాలు, అన్ని శాఖల పరంగా అభివద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా, తీర్మానాలు చేశారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


బెడ్ అందజేస్తున్న దాత

సర్జికల్ బెడ్ వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ముసునూరు నివాసులు కానిస్టేబుల్ కేశవరపు. ఏసురత్నం, వారి తండ్రి విశ్రాంత ఆర్మీ ఉద్యోగి స్వర్గీయ కేశవరపు. కొండయ్య జ్ఞాపకార్థంగా ఏలూరు పాడులో ఉన్న ఆపద్బాంధవ మధు వృద్ధాశ్రమానికి సంయుక్త సేవా సంస్థ ద్వారా సర్జికల్ బెడ్‌ని వితరణగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో దాత కానిస్టేబుల్ కేశవరపు.ఏసురత్నం, వారితల్లికేశవరపు.కోటిరత్నం ,సంయుక్త సేవా సంస్థ సీనియర్ సభ్యులు షేక్ ఖాధర్ బాషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, వద్ధాశ్రమం నిర్వహకుడు దామా. మధుసూదనరావు పాల్గొన్నారు.

విధేయతకే పట్టం

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా మండల వాసి టీడీపీ సీనియర్ నాయకులుఅరికట్ల జనార్ధన్ నాయుడును అధిష్టానం ప్రకటించింది . ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎళ్ల తరబడి టీడీపీ పార్టీ కి అహర్నిశలు కృషి చేస్తూ మండల ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తూ పార్టీని బలోపేతం చేయడంతో ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం మార్కెటింగ్ చైర్మన్ గా ప్రకటించింది.మండలంలోని నాయకులు రవీంద్రారెడ్డి, సురేష్, వెంకటేశ్వర్లు, కొండయ్య పలువురు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

దుస్తులు అందజేస్తున్న దృశ్యం

కిశోర బాలికలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి బ్రాహ్మణ మహా సంఘం, సనాతన ధర్మ భారతి యూ.కే.ఒంగోలు వారి తరపున కావలి ఇన్చార్జిప్రెసిడెంట్ పి వీఎస్ ప్రసాద్ అధ్యక్షతన సోమవారం 15 మందికి ఆడ పిల్లలకు డ్రెస్ మెటీరియల్స్ అందించారు. దీనికి అవసరమైన స్టిచ్చింగ్ కూలి కూడా సంస్థ వారే ఇచ్చి ఉన్నారు. కార్యక్రమంలో శంకరమఠం ప్రధాన అర్చకులు తెలికేపల్లి రామచంద్రయ్య, మల్లికార్జున శర్మ, ప్రధాన కార్యదర్శిజి.మారుతి రామారావు,రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE : NELLORE

E.P. No. 8 /2019
O.S. No. 212 /2017

1. Shaik Khadarunnisa,
W/o Rashid Basha,
2. Shaik Masthan Valli,
S/o Celara Saheb - DHRS/Plaintiffs
Vs.
Palavalli Raghunadh Reddy
S/o Venkata Rami Reddy
- JDR / Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని తే16-06-2025ది న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District - Nellore Registration District - Nellore Sub Registration - Nellore Municipal Corporation - Nellore City - Haranadhapuram - an extent of Acs. 5-53 cents out of it Acs. 4-53 cents comprised in S.No. 1324-A of Nellore Bit-II laid into Plots- vacant site of 33 1/3 ankanams in plot No.54 and 30.83 ankanams in plot No.55 - Total 64.16 ankanams, near Door No.16/3/1299, Bounded by:- East : Plot Nos.56 & 57, Sout: Plot No.53, West : Layout Road, and North : Layout Road.
an undivided half share out of 64.16 ankanams.

DHR Value of Rs.20,00,000/-
Field Assistant Value of Rs.38,00,000/-
Market Value of Rs.36,73,456/-

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

శేష వాహనంపై కామాక్షితాయి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన భక్తుల కొంగు బంగారం కోర్కెలు తీర్చే కల్పవల్లి జొన్నవాడ గ్రామంలో పినాకిని నదీ తీరాన కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లు సోమవారం శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయాకర్తలకు శ్రీశైలం శ్రీనివాసులు కుమారులు, మేనకూరు ఆదిశేషారెడ్డి కుమారుడు రమణారెడ్డి వ్యవహరించారు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

ఎయిడ్స్ వ్యాధి నివారణపై కళారూపాలు

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ, శ్రీనివాస బృందం, శ్యామలమ్మ బృందంతో సోమవారం వీధి నాటకముల ద్వారా కావలి లోని బ్రిడ్జి సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ లలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .కార్యక్రమములో ప్రాజెక్ట్ మేనేజర్ జె. రూత్ బేనోమి,ఏ.ఎన్.ఎం. అనిత , ఓ.ఆర్.డబ్ల్యూ హేమలత, ప్రశాంతి, పీర్ ఎడ్యుకేటర్స్ శ్రీరేఖ,

మొల్లక్క, లక్ష్మి, నందిని పాల్గొన్నారు.